# India – Nigeria Strategic and Counter-Terrorism Dialogue

March 05, 2021

---

## భారత్ - నైజీరియా వ్యూహాత్మక మరియు ఉగ్రవాద నిరోధ చర్చలు

మార్చి 05, 2021

జాతీయ భద్రతా సలహాదారు శ్రీ అజిత్ కె. దోవల్ కేసీ ఆహ్వానం మేరకు, నైజీరియా జాతీయ భద్రతా సలహాదారు మేజర్ జనరల్ (రిటైర్డ్) బబగనా మోంగునో న్యూఢిల్లీలో పర్యటించారు. భారత్ మరియు నైజీరియాల మధ్య జాతీయ భద్రతా సలహాదారుల(ఎన్ఎస్ఏ) స్థాయిలో 2021 మార్చి 4-5 తేదీల్లో జరిగిన మొట్టమొదటి వ్యూహాత్మక మరియు ఉగ్రవాద నిరోధ చర్చల్లో పాల్గొనేందుకు ఆయన విచ్చేశారు.

భారత్ మరియు నైజీరియాల మధ్యనున్న సన్నిహిత మరియు వ్యూహాత్మక భాగస్వామ్యం కార్యాచరణకు లోబడి, సైబర్ స్పేస్ సహా అంతర్జాతీయ నేరాలు, ఆయుధాలు మరియు డ్రగ్ స్మగ్లింగ్‌తో పాటు ఉగ్రవాదం, అతివాదం, రాడికలైజేషన్ నుంచి ప్రజాస్వామ్య సమాజాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై జాతీయ భద్రతా సలహాదారులు కూలంకషంగా చర్చలు జరిపారు.

అన్ని విధాలైన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ పోరాటాన్ని మరింత పెంచడానికి నిర్దిష్ట రంగాల్లో సహకారానికి గల అవకాశాలను ఇరు పక్షాలు గుర్తించాయి. ఉగ్రవాదం అనేది ఏ రూపంలో లేదా ఏ ఉద్దేశంతో ఉన్నా కూడా దాన్ని సమర్థించే ప్రసక్తే ఉండదన్న తమ అభిప్రాయాన్ని పునరుద్ఘాటించాయి. దీనికి సంబంధించిన రంగంలో అంతర్జాతీయ యవనికపై తమ సహకారాన్ని పెంపొందించుకోవడం అలాగే క్రమం తప్పకుండా సంప్రదింపులను కొనసాగించేందుకు కూడా వారు అంగీకరించారు.

ఈ పర్యటన సందర్భంగా, నైజీరియా జాతీయ భద్రతా సలహాదారు విదేశీ వ్యవహారాల మంత్రితో కూడా సమావేశమయ్యారు.

**న్యూఢిల్లీ**

**మార్చి 05, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.